# 10

# యేసును తెలుసుకోవడం ఈ రోజుల్లో సాధ్యమా?

"చరిత్రలో నీవు ప్రాముఖ్యంగా కలుసుకొనేది ఎవరిని" ఈ ప్రశ్న యింటర్వ్యూ సమయంలో ఒక వ్యక్తిని ప్రశ్నించటం జరిగింది. దానికి సాధారణమైన జవాబు "... నజరేయుడైన యేసు." ఎందుచేతనంటే, బైబిలు మరియు చరిత్ర గ్రంథాలు యేసును గూర్చి ఎంతో గొప్పగా ప్రచురిస్తున్నాయి. అందుకే ఆయనను కలుసుకోవాలని మనలో అనేకులం ఆశపడుతాం.

ఎవరిని గురించి అయినను *తెలుసుకోవడానికంటే* అసలా వ్యక్తిని *తెలుసుకోవడానికి* మధ్య ఎంతో తేడావుంది. మనం చరిత్రను చదివేటప్పుడు గతంలో జీవించిన అనేక వ్యక్తుల గురించి తెలుసుకుంటుంటాం! అంతేగాని వాళ్ళు మనకు పరిచయస్తులు అంతే కాని భాగా తెలుసుకున్నవారని కాదు. ప్రస్తుతం ఈ పాఠ్యభాగంలో యేసును గూర్చి మనం ఏమి తెలుసుకోగలమో అన్న విషయం గురించి మనస్కరిస్తున్నాము. చరిత్రలో ఒక ప్రాముఖ్యమైన వ్యక్తి గురించి తెలుసుకోవాలంటు వేస్తున్న ప్రశ్న యేసు గురించి తెలుసుకోవాలని మనం వేస్తున్న చరిత్రాత్మక ప్రశ్నవలే ఉన్నది: ఆయనను గురించి ఏ ఆధారాలుగల సమాచారం మనకు లభిస్తుంది, ఎప్పుడు, ఎక్కడ, మరియు ఆయన ఎలా జీవించాడో, ఆయన ఏ భాష మాట్లాడాడో ఆయన తను గూర్చి తాను ఏమనుకున్నాడో, ఆయన దేనిని నమ్మాడు, ఆయన ఏవిధంగా మరణించాడు. యేసును గూర్చి మనం పఠించేటప్పుడు ఆయన మరణంనుంచి తప్పక లేచాడా! అది సాధ్యమేనా అన్న విషయాలు తప్పక ప్రశ్నించుకోవాలి.

ఇప్పుడు క్రొత్త నిబంధన రచయితలు ఏ ప్రశ్న వేసుకున్నారో అదే ప్రశ్న మనం కూడ అడగటానికి సమయం ఆసన్నమయినది. అదే యేసును గురించిన సమాచారానికి ఆధారమైవున్నది. యేసును తెలుసుకోవడం ఈ రోజుల్లో సాధ్యమా? యిది వాస్తవంగా ఒక చరిత్రాత్మక ప్రశ్న కానప్పటికి యిది యేసు యొక్క చరిత్ర మనకు అందిస్తున్న సమాచారాన్నిబట్టి ఈ ప్రశ్న తలెత్తుతుంది. ప్రాముఖ్యంగా ఆయన మరణం నుంచి లేచాడని, ఆయన పరలోకంలో సజీవుడుగా ఉన్నాడని చెప్పబడిన వాస్తవాలను బట్టి. దాంట్లో గనుక ఏదైన సత్యం ఉన్నట్ట యితే ఆయనను మనం పూర్తిగా తెలుసుకోగలం, అంతేగాని ఆయన "గురించి" కాదు. యిది వేదాంతపరమైన ప్రపంచంలోకి మరియు మన వ్యక్తిగత విశ్వాసంలోనికి మనలను ప్రవేశింపచేస్తుంది. ఇవన్ని కూడ చారిత్రాత్మక పఠనం ద్వారా వివరణాత్మకంగా మనకు అందగల్గినవి కాదు. యేసును *గురించి* తెలుసుకున్న సమాచారం ఎంతో విలువైనట్టయితే మనం యిలాంటి ప్రశ్నను అడుగవలసివున్నది. యేసును గురించి మనకు లభిస్తున్న ఆధారాలు ఆయనను మనం ఖచ్చితంగా *తెలుసుకోవచ్చు* అన్న సలహాను అందిస్తున్నాయి. దీనికితోడు *కేవలము* చరిత్రాత్మక ప్రశ్నలేం మనం వేయనక్కరేలదు, అవునా?

యేసు సిలువవేయబడక మునుపు యేసు తన తండ్రికి చేసిన ప్రార్థన యోహాను

సువార్తలో నమోదు చేయబడివున్నది,

> తండ్రీ, నా గడియ వచ్చియున్నది. నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు నీ కుమారుని మహిమపరచుము. నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన నిత్యజీవము అనుగ్రహించునట్లు సర్వశరీరులమీదను ఆయనకు అధికారమిచ్చితివి. అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము (యోహాను 17:1బి-3).

యేసు యొక్క స్వంత మాటల్లో మన గమనాన్ని ఉంచినట్లయితే మనం ఆయనను తెలుసుకోవట్టు మరియు దేవున్ని కూడ తెలుసుకోవడం సాధ్యపడుతుంది. యిదే "నిత్య జీవము" గూర్చిన పూర్తి వివరణ: దేవుడు నిజంగా ఏమైవున్నాడో అన్నదాన్ని ఆయన కుమారుడైన యేసు అను వ్యక్తిలో "చూడడమైవున్నది" (యోహాను 1:14-18). ఆయన తన సమాకాలికల గురించే కేవలం మాట్లాడడం లేదు. ఎందుచేతనంటే ఆయన తర్వాత ప్రార్థనలో తన శిష్యుల బోధలు వినుట ద్వారా తనను నమ్మినవారి కోసం ఆయన ప్రార్థించడం గమనిస్తున్నాము (17:20 చూడు).

## ఆయన యిప్పటికి మనతో ఉన్నాడు

యేసును ఈ రోజుల్లో మనం తెలుసుకోవచ్చు అంటూ క్రొత్త నిబంధనలో వ్రాసింది యోహాను ఒక్కడు మాత్రమే కాదు. లూకా తన సవార్తను ప్రారంభించడంలోనే తనకు సహాయం చేసిన థెయోఫిలాతో యిలా వ్రాయుట యుక్తమని అనుకున్నాడు, "ఘనతవహించిన థెయొఫిలా, ఆరంభమునుండి కన్నులార చూచి వాక్య సేవకులైనవారు మనకు అప్పగించిన ప్రకారము మనమధ్యను నెరవేరిన కార్యములనుగూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటినన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటినిగూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని" (లూకా 1:1-4). అపొస్తలుల కార్యములో కూడ లూకా యిదే ఆలోచనను కొనసాగిస్తున్నాడు: "ఓ థెయొఫిలా, యేసు తాను ఏర్పరచుకొనిన అపొస్తలులకు పరిశుద్ధాత్మద్వారా, ఆజ్ఞాపించిన తరువాత ఆయన పరమునకు చేర్చుకొనబడిన దినమువరకు ఆయన చేయుటకును బోధించుటకును ఆరంభించిన వాటినన్నిటినిగూర్చి నా మొదటి గ్రంథమును రచించితిని" (అపొస్తలుల కార్యములు 1:1, 2). లూకా తన మొదటి గ్రంథంలో (లూకా సువార్త) "యేసు ఏమి చేశాడో తర్వాత *దేన్ని* బోధించాడో" వ్రాసాడు (నొక్కి చెప్పింది నాది). లూకా సువార్తలో లూకా తాను చెప్పిన కథను యింకా ముగించను లేదు. ఎందుకంటే, యేసు కూడ యింకా ముగించలేదు. అపొస్తలుల కార్యంలో యేసు ఏమైతే చేయటానికి దేన్నయితే బోధించడానికి పరిశుద్ధాత్మ యొక్క ప్రసన్నత ద్వారా *కొనసాగించ*బడటం వివరించబడింది - ఆయన పరలోకమునకు వెళ్ళిన తర్వాత తన శిష్యులతో ఆత్మ రూపంగా జీవించి తన సన్నిధిని కొనసాగించడం వివరించబడింది (అపొస్తలుల కార్యములు 1:6-11). లూకా నమోదు చేసిన వివరాలనుబట్టి, యేసు తన శిష్యులకు తన పునరుత్థానం తర్వాత ఏమని చెప్పాడో మరియు పరిశుద్ధాత్మను పంపిస్తానని "తండ్రి వాగ్దానం" చేశాడని ఆ పరిశద్ధాత్ముడు త్వరలో వారి మీదకు వస్తాడని వివరించాడు

(అపొస్తలుల కార్యములు 1:4, 5). అపొస్తలుల కార్యములు మనం చదువుతున్నప్పుడు యేసు పరిశుద్ధాత్మ యొక్క ఉనికి ద్వార ప్రజల్లో తన కార్యాలను *కొనసాగిస్తున్నాడని* తన బోధలు చేస్తున్నాడని మనం తెలుసుకోగలం.

అందువల్ల, అపొస్తలుల కార్య గ్రంథం ప్రస్తుతం మన ప్రశ్నలయినటువంటి "యేసును తెలుసుకోవడం ఈ రోజుల్లో సాధ్యమా?" అనే ప్రశ్నకు జవాబు వెతుక్కోవడానికి సరైన గ్రంథంగా గ్రహించగలము.

## "గూర్చి ఎరుగుట" నుండి "ఎరుగుట" వరకు

పరిశుద్ధాత్ముని పంపిస్తానని యేసు వాగ్దానము చేసిన రీతిగానే అపొస్తలుల కార్యం 1 అధ్యాయంలో అది నెరవేరింది. యిది యూదుల "పెంతెకొస్తు పండుగ" సందర్భ దినం ("యాభై" అను గ్రీకు పదంనుండి వచ్చింది యిది పస్కా తర్వాత 50వ రోజున జరుపుకునేది కాబట్టి). యేసు పస్కా రోజున సిలువ వేయబడ్డాడు, తర్వాత 50 రోజులకు యెరూషలేము యాత్రికులతో కిటికిటలాడింది, వారంతా పెంతెకొస్తు పండుగ జరుపడానికి ఆ పట్టణానికి వచ్చారు. యేసు శిష్యులు కూడ అక్కడ ఉన్నారు ఎందుచేతనంటే యేసు వారికి చెప్పిన రీతగానే మరియు అకస్మాత్తుగా పరిశుద్ధాత్ముడు మూడు రీతులుగా వారిమీద వాలినాడు. యిది వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వనివలె ప్రారంభమైంది. తర్వాత అగ్ని వారి తలలమీదికి దిగివచ్చినట్టుగా ఉన్నది. అప్పుడు వారు నేర్చుకొనని అన్య భాషలతో మాట్లాడ్డానికి ఎంతో అద్భుతంగా సమర్థవంతులైనారు. (చూడు 2:8, 11 వచనాలు చూచిన ట్లయితే వారు "దేవుని యొక్క గొప్ప కార్యములు" గూర్చి ప్రచురించగల వాస్తవమైన భాషలు మాట్లాడారు అని వివరించబడింది.)

సామాన్యంగా, యిది జన సమూహాలను ఎంతో ఆకర్షించింది. యిదంత ఏమిటి అని ప్రజలు కూడ తెలుసుకోవాలన్న ఆతృత కనపరిచారు. అక్కడ ఆ దినాన జరిగిన గొప్ప సంఘటన పెంతెకొస్తు పండుగ "ప్రాముఖ్యమైనది" కాదు కాని, యిక్కడ వారు మాట్లాడిన వివరణ ప్రాముఖ్యమైనది. యింకా అంతకంటె ఎక్కువ ఏదో జరిగింది. యిక్కడ పేతురు లేచి నిలువబడి అసలు అదంతా ఏమిటో చెప్పడానికి ప్రారంభించాడు. అతడు వివరిస్తూ యిలా అన్నాడు, పూర్వకాలం యోవేలనే ప్రవక్త ద్వారా అనేక యుగాలకు ముందే జరుగబోవు సంఘటనలను గూర్చిన నెరవేర్పు గురించి చెప్పినదే. దేవుడు తన ఆత్మను మానవ కోటి పై "కుమ్మరిస్తాడనే" అది ఏదో కొందరి ప్రవక్తలమీదగాని, రాజుల మీదగాని ఇశ్రాయేలులో ప్రాముఖ్య నాయకుల మీద మాత్రమే కుమ్మరించబడినది కాదు. అది అందరిదే! (2:14-21). ఈ పరశుద్ధాత్ముడు - క్రీస్తు యొక్క ప్రసన్నత - అందరికి అందుబాటు అయినది. అదంతా వివరించిన తర్వాత పేతురు యేసును గురించి సంక్షిప్తంగా వివరించడానికి పూనుకున్నాడు. దేవుని యొక్క మహత్తకార్యములు ఆయన ద్వారా జరిగించబడ్డాయి. మరియు ఆయన సిలువ వేయబడుటకు ఏలా అప్పగింపబడ్డాడో అనునది మరియు యిక ఆయన మరణం ఆయన కథకు ముగింపు కాదు. దేవుడు యేసును మరణంనుంచి లేపాడని పేతురు వాక్యాల ద్వారానే ప్రత్యేకముగా కీర్తనలు 16:8-11 మరియు 110:1 (2:22-35) గ్రంథంలోనుంచి స్పష్టం చేసినట్టుగా ఉన్నది. ఆయన యొక్క సందేశానికి చిట్ట చివర అంశం యిదే: "మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు

వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను" (36 వచనం).

ఇలాంటి సందేశం ఎంతో మందిని కలవరపర్చినంతగా తయారైంది. పేతురు మాటలు ఆ రోజున వినేవారిని వారే యేసు మరణానికి కారకులు అనేంతవరకు నింధారోపణ చేసినట్టుగా భావించబడింది. యేసు నిజంగా "మెస్సీయనని" చెప్పుకుంటూ మోసగించే వ్యక్తి కాదని ఆయన నిజంగా దేవుని యొక్క "మెస్సీయ" మరియు "ప్రభువు" అని నిరూపణ అయింది. ఈ సందర్భంలో వారు అపొస్తలులను మరియు పేతురును "యిప్పుడు మేము ఏమి చేయాలి" (37 వచనం) అని అడగవలసి వచ్చింది. పేతురు యొక్క జవాబు ఎంతో అర్థవంతంగా ఉంది: "పేతురు - మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (38 వచనం). పేతురు యిలా జవాబిచ్చాడు, ఎవరైతే మారుమనస్సు పొంది యేసు నామంలో బాప్తిస్మం తీసుకుంటారో వారు *పరిశుద్ధాత్మను పొందుతారు* అని చెప్పినాడు. యింకో విధంగా చెప్పాలంటే, క్రీస్తు సన్నిధి కూడ వారితో ఉంటుంది. యే క్రీస్తునైతే వారు సిలువ వేశారో ఆ క్రీస్తు లేచాడు. ఎవరైతే ఆయనయందు విశ్వాసం వుంచుతారో ఆయన బోధల అనుచరులైనారో వారితో కూడ ఆయన సన్నిధి ఉంటుందని చెప్పబడింది. మరియు ఎలా రక్షించబడాలో అన్న ప్రశ్నకు పేతురు ఎలా జవాబు చెప్పాడో చారిత్రాత్మక క్రీస్తు యొక్క ప్రత్యక్ష సందేశంతో ముడిపడియుంది. వారు ఎవనియందు విశ్వాసం ఉంచాలనుకున్నారో మరియు ఎవరియందు విధేయత చూపించవలననుకున్నారో ఆయనే ఈయన. ఈ విధంగానే ఆయనను "ఎరుగగలరు": ఆయనను గురించిన సందేశం ద్వారా మరియు పరిశుద్ధాత్మ యొక్క ప్రసన్నత (ఉనికి) వారితో ఉండుట ద్వారా ఎరుగగలరు. తరువాత, అదే సందేశాన్ని తొలిగా యూదులు కానివారు అంగీకరించినప్పుడు వారు దేవుని చేత అంగీకరింపబడిరని మరలా పరిశుద్ధాత్మ యొక్క ప్రసన్నత ద్వారా సంకేతం చేస్తున్నట్టుంది. (సమరయులకు [సంకర యూదులు] యిది 8:14-16లో జరిగింది; మరియు 10:44-48; 11:15-18లో అన్యజనులు కూడ ఈ సందేశాన్ని అంగీకరించారని వివరించబడింది.)

పరిశుద్ధాత్ముని పొందటం అంటే యేసు యొక్క సువార్తను వినడం ద్వారా, అంగీరించటం ద్వారా, విదేయత చూపడం ద్వారా మాత్రమే నెరవేరగలదు. యిది అపొస్తలుల కార్యములు 5:32లో ప్రత్యేకముగా ప్రస్తావించబడింది. ఈ సమయంలో పేతురును యితర అపొస్తలులును యూదుల అధికారుల వద్దకు తేబడటం వారు యేసు గురించి చెప్పటం మానకపోయారంటే కఠినమైన శిక్షకు గురికాగలరు. చెప్పబడిన సందర్భం, మొదటిగా వారు యిలా జవాబు యిచ్చారు, "మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను గదా" (29 వచనం); మరియు వారు యిలా అన్నారు, "మేమును, దేవుడు తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు" సాక్షులం అని చెప్పడం జరిగింది. ఆత్మ (అనగా యేసు ప్రసన్నత) కేవలము ఆయనను గూర్చి తెలుసుకున్నంత మాత్రాన రాదు, లేదా ఏదేమైన భావోద్రేకాల అనుభవంవల్ల కూడ రాదు. కాని అది ఎలా సంభవిస్తుందంటే అపొస్తలులు యేసును గూర్చి అందించిన నిజమైన సందేశాన్ని మనం అంగీకరించి, వారు ఆజ్ఞాపించినట్లుగా పశ్చాత్తాపపడి యేసు నామంలో బాప్తిస్మం తీసుకొనుట ద్వారానే జరుగుతుంది. ఈ వివరణలు అపొస్తలులు మనకు అందిస్తున్నారంటే అలా చేయమని యేసు వారికిచ్చిన సూచనల ప్రకారమే వారు అందిస్తున్నారు:

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగాను చేయుడి; తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. *ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతోకూడ వున్నానని* వారితో చెప్పెను (మత్తయి 28:19, 20; నొక్కి చెప్పింది నాది).

## "పౌలు, యేసును కలుసుకోవడం"

మనకు యేసును గూర్చిన పురాతనపు చారిత్రాత్మక సమాచరం అందడానికి మూలాధారం పౌలు ద్వారా అని మనం యింతకు ముందే గ్రహించ గల్గియున్నాము. "అన్యజనులకు అపొస్తలుడను" అంటూ పౌలు తన్ను తాను పిలుచుకొనేవాడు (రోమీయులకు 11:13; 1 తిమోతి 2:7 చూడు). యూదా మతానికి ఆవలివున్నవారికి యేసును గూర్చిన వృత్తాంతాన్ని తెల్పడానికి దేవుడు తనను ఏర్పరచుకున్నాడని పౌలు యొక్క నమ్మకం (అపొస్తలుల కార్యములు 9:15; గలతీయులకు 1:15, 16; 2:9). మొట్టమొదటిగా పౌలును అపొస్తలుల కార్యాల్లో మనం కనుగొన్నప్పుడు అతడు అపొస్తలుడైన పౌలు కాదు సుమా! అతడు తార్సువాడైన సౌలు, అప్పుడే ఉద్భవించిన క్రైస్తవ విశ్వాసులను ఎంతో భయంకరంగా హింసించినవాడు (గలతీయులకు 1:13లో అతడే ఒప్పుకుంటున్నాడు). వాస్తవానికి యేసంటే ఎవరో అతనికి తెలియదు. యేసు అతనికి ప్రత్యక్షమైనప్పుడు అతడు విశ్వాసులను హింసించడానికి వెళ్తున్నాడు, అప్పుడు సౌలు అడిగినాడు, "ప్రభువా నీవెవడవని అతడడుగగా ఆయన – నేను నీవు హింసించుచున్న యేసును" (అపొస్తలుల కార్యములు 9:5). ఈ సంఘటన జరిగిన మూడు రోజుల తర్వాతగాని అతడు దీనిలో అసలైన తాత్పర్యాన్ని కనుక్కోగల్గినాడు. అననీయ అనే వ్యక్తి యితని వద్దకు వచ్చి ఆ కనబడిన వ్యక్తి ప్రభువైన యేసు మాత్రమే అని చెప్పినాడు. అననీయ వెళ్ళి అతనిపై చేతులుంచి అతడు చూపు పొంది పరిశుద్ధాత్మతో నింపబడులాగున ప్రార్థించుటకు పంపబడినాడు (అపొస్తలుల కార్యములు 9:17, 18). కొంత కాలం తర్వాత స్వయంగా జరిగిన ఆ అద్భుతమైన సంఘటనల గురించి మన్నన చేసుకున్నాడు. (అపొస్తలుల కార్యములు 13:13 నుండి పౌలు అని పిలువబడినాడు.) పౌలు అననీయ తనకు ఎలాంటి సూచనలిచ్చాడో అన్న విషయాన్ని యిలా చెప్పినాడు, "గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసికొనుమని చెప్పెను" (అపొస్తలుల కార్యములు 22:16). ఈ విధంగా పౌలు యేసును గురించి తెల్సుకో గల్గినాడు.

యేసును ఎరుగుట పౌలుకు పూర్తిగాలేదు. గ్రీకు పట్టణమైన ఫిలిప్పీయులకు అతడు లేఖను వ్రాస్తూ యేసును ఎరుగుట అనేది ఆయన అనుభవిస్తున్నాడు, కాని యింకా ఎంతో మున్ముందు లోతుగా తెల్సుకునే అనుభవంలోనికి వెళుతున్నానన్నాడు. ఈ ఫిలిప్పీ సంఘానికి పౌలు గట్టిగా హెచ్చరిక చేస్తూ, కొందరు కేవలం యేసును అనుసరించుట మాత్రమే సరిపోదు, క్రీస్తు సందేశంతోపాటు యూదుల ఆచారమైన సున్నతిని కూడ ఖచ్చితంగా పాటించాలి అని చెబుతున్నవారికి దూరంగా జాగ్రత్తగా ఉండమన్నాడు. అది క్రైస్తవ్యం ప్రారంభ దినాల్లో ఉన్న సమాన్యమైన సమస్య అయ్యున్నది. (అపొస్తలుల కార్యములు 15:1–5; గలతీయులకు 5:1–6 చూడు.) ఫిలిప్పీయులకు 3:4–6 ద్వారా అతడు అందరిలా గొప్ప నిష్టగల యూదుడనని స్పష్టం చేసుకున్నాడు. ఈ సందర్భంలో యిలా వ్రాస్తున్నాడు:

అయినను ఏవేవి నాకు లాభకరములై యుండెనో వాటిని క్రీస్తునిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని. నిశ్చయముగా నా ప్రభువైన యేసు క్రీస్తునుగూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను. క్రీస్తుని సంపాదించుకొని, ధర్మశాస్త్రమూలమైన నా నీతిని గాక, క్రీస్తునందలి విశ్వాసమువలనైన నీతి అనగా విశ్వాసమునుబట్టి దేవుడు అనుగ్రహించు నీతిగలవాడనై ఆయనయందు అగపడునిమిత్తమును, ఏ విధముచేతనైనను మృతులలోనుండి నాకు పునరుత్థానము కలుగవలెనని, ఆయన మరణవిషయములో సమాన భావముగలవాడనై, ఆయనను ఆయన పునరుత్థానబలమును ఎరుగు నిమిత్తమును, ఆయన శ్రమలలో పాలివాడనగుట యెట్టిదో యెరుగు నిమిత్తమును, సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను.

ఇదివరకే నేను గెలిచితిననియైనను, ఇదివరకే సంపూర్ణ సిద్ధి పొందితిననియైనను నేను అనుకొనుటలేదు గాని, నేను దేని నిమిత్తము క్రీస్తుయేసు చేత పట్టబడితినో దానిని పట్టుకొనవలెనని పరుగెత్తుచున్నాను (ఫిలిప్పీయులకు 3:7-12).

తాను క్రీస్తును అప్పటికే ఎరిగియున్నానని యింకా క్రీస్తును ఎక్కువగా తెలుసుకోవాలని ఆశతోవున్నానని పౌలు అంటున్నాడు. యేసుక్రీస్తును తెలుసుకోవడమనేది అతని ప్రస్తుత కర్తవ్యమే కాదు అది ఆగకుండ యింకా ముందుకు కొనసాగించడమే గురి అని స్పష్టం చేశాడు, కేవలం క్రీస్తును *గురించిన* జ్ఞానమే పౌలు కోరుకుంటున్నాడు (అంటే అప్పటికే ఆయనను చూచాడు 1 కొరింథీయులకు 9:1) కాని యేసు యొక్క జ్ఞానాన్ని పొందాలి అన్నదే అతని అపేక్ష. ప్రభువును గురించిన ఆ జ్ఞానము కేవలం ఆయన స్వారూప్యములోనికి మార్చబడడం వల్లనే లక్ష్యమవుతుందన్న విషయాన్ని నొక్కి వక్కాణించాడు, అనగా యేసును గూర్చిన శుభవార్తను అందించుచున్నప్పుడు శ్రమలలో భాగస్థుడు కావడం ద్వారా జరుగుతుంది. యిది ఎంతో విలువ చెల్లించాల్సినది, శ్రమతోకూడినదైయున్నది (ఫిలిప్పీయులకు 1:12-30).

## కొనసాగే బాంధవ్యమది

పౌలు మాదిరిని మనం గమనిస్తున్నట్లయితే యేసును కలుసుకోవడమనేది అంతటితో ముగిసే సంగటన కాదు. అది మనకు ఒక్కసారి సంభవించిన తర్వాత అంతటితో మనం దానినుండి నడిచి వెళ్ళిపోయేది కాదు, అలా ఎలా వెళ్ళిపోగలం? అది మనం ఎలా కోరుకోగలం? అసలు యేసును తెలుసుకోవడమనేది జీవితాలను మార్చివేయునంత ప్రభావవంతమైనది.

మొదటి శతాబ్దపు చివరి భాగంలో, యోహాను తన మొదటి పత్రికను వ్రాశాడు, అది గొప్ప పోరాటాన్ని ఎదుర్కొంటున్న క్రైస్తవుల గుంపు కోసం వ్రాయబడింది. యేసు మరియు క్రీస్తు యిద్దరు ఒక్కరే అన్న విషయాన్ని నమ్మని విశ్వాసుల గుంపు (నాస్టిక్ విధానాలు) బారినుండి అసలైన విశ్వాసులను కాపాడుటకు యిది అవసరమైయున్నది. మరియు ఈ సంఘ వ్యతిరేకులు యేసు బోధించిన విధానాలను త్రోసివేసినారు, అవినీతి విధాన జీవితాలు జీవించ మొదలు బెట్టినారు. దీనికి ఫలితంగా, వారు యేసంటే *తెలియనివారు* అని యోహాను అంటున్నాడు.

మేమాయనవలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా – దేవుడు వెలుగై యున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు. ఆయనతోకూడ సహవాసముగలవారమని

> చెప్పుకొని చీకటిలో నడిచినయెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము. అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసముగలవారమైయుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపములేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపముచేయలేదని చెప్పుకొనినయెడల, ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు.
>
> ... ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యములేదు (1 యోహాను 1:5-2:4).

యిక్కడ పౌలు విధానాన్నిబట్టిగాని యోహాను విధానాన్నిబట్టిగాని యేసును ఎరుగుట అంటే? "ఆయన నడిచిన విధానంలోనే నడవడం" అని అర్థం. (ఆయన జీవించిన మాదిరిగానే జీవించడమని) ఆయన తన అనుచరులకు అదేవిధంగా బోధించాడు, నేర్పించాడు (1 యోహాను 2:6) అర్థమేమంటే "యేసును ఎరిగియుండుట" అంటే ఏదో ఆయనను గురించిన కొన్ని ఊహలు కలిగియుండడంకాదు లేదా ఏదో శక్తి ప్రభావాలు మంత్ర శక్తులున్నట్లు ప్రవర్తించడం కాదుగాని, ఆయన నడిపించే మార్గంలో ఆయన సన్నిధిని అనుభవించడమే సుమా. ఈ మార్గదర్శకపు విధానాలన్ని యోహాను మొదటి పత్రిక, పౌలు వ్రాసిన పత్రికలు మరియు సువార్తల్లో సంక్షిప్తరించబడియున్నాయి - అవన్ని యేసును గూర్చి మనకు తెల్పుచున్నాయి.

## అంతము లేని జ్ఞానము

ఈ జీవితంలో మన అనుభవాలతో ఆయనతో మన సంబంధం ఆగిపోదని యేసు వాగ్దానం చేసియున్నాడు. ఎప్పుడైతే ఆయనను ఎరిగియున్నామో అప్పుడే ఆయన వారమైనామని ఆయన చెప్పియున్నాడు. మరలా ఆయన తిరిగి వచ్చినప్పుడు తన వారుగా ఆయన మనలను కోరుకుంటాడు. ఆయన నిత్యత్వంలో మనం జీవించడానికి మనలను సిద్ధంచేస్తున్నాడు. ఆయన వెడలిపోవడం (మరణించడం) లాంటి ఆలోచనలను బట్టి ఆయన శిష్యులు ఎంతో కలవరపడినారు,

> మీ హృదయములను కలవరపడనియ్యకుడి, దేవునియందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాసముంచుడి, నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును (యోహాను 14:1-3).

వారిలో ఒకడైన తోమా, యేసు ఎక్కడికి వెళ్లుతున్నాడో అన్న విషయం తనకేమి అర్థం కావడం లేదని ఫిర్యాదు చేసుకున్నప్పుడు ఆయన అతనితో "నేనే మార్గమును, సత్యమును, జీవమునైయున్నాను" అంటూ జవాబిచ్చాడు (యోహాను 14:6). మనకు ప్రతి విషయం కళ్ళకు కట్టినట్టు కనబడాలి అంటూ మనకు అర్థంకాని అందని విషయాలు గురించి తెలుసుకోగల సామర్థ్యం మనకు లేకపోవచ్చు, కాని మన పని ఆయనను అనుసరించడమే.

ఏదో యేసును గురించి తెలుసుకొనుటయే కాదు, అసలు యేసును తెలుసుకొనియుండుట తప్పక సాధ్యం అంటూ క్రొత్త నిబంధన సూచిస్తుంది. ఆయన జీవితం మరణ, పునరుత్థాన సందేశం ద్వారానే ఆయన్ను మనం తెలుసుకోగలం. పశ్చాత్తాపపడడం, బాప్తిస్మం ద్వారా మన విధేయతను ఆయనకు కనబర్చడం ద్వారా ఆయన్ను తెలుసుకోగలం. మనలో జీవించుటకు వచ్చిన ఆయన ఆత్మద్వారా ఆయనను ఎరుగగలం. ఆయన బోధించిన ప్రకారం మరియు ఆయన జీవించిన ప్రకారం జీవించుట ద్వారా మనం ఆయనను ఎరుగగలం. ఆయనను మనం ఎరిగియున్నట్లయితే పరలోకంలో నిత్యం ఆయనతో జీవించగలం.

యిక్కడొక జాగ్రత్త హెచ్చరిక ముఖ్యం: మొదటి శతాబ్దంలో యేసునెరిగినవారు వారి వారి జీవితాలు మారిన అనుభవంలోనికి ఎలా వచ్చారో మనం యిప్పటికే చూచియున్నాము. వారు ఆయన్ను అనుసరించారు. వారి జీవితాలు మారినాయి. మనం కూడ అలాగే మార్పు చెందగలం అన్న పూర్తి నమ్మకం మనకు కూడ కలదు అన్నదానికి అన్ని ఋజువులు ఉన్నాయి – ఔను మనం తప్పక మార్పు చెందగలం, చెందాలి కూడ. యేసును ఎరిగియుండుట నీ జీవితాన్ని మార్చివేస్తుంది.

ఆయనను తెలుసుకోడానికి సిద్ధంగాయున్నావా?